Wide Coverage is received in National and Local News Papers on the Prime Minister GatiShakti Maritime Sumit 2022 being organized by Visakhapatnam Port Authority at Administrative Office Building on 22nd & 23rd November, 2022.

Andhra Jyothi, Dt- 23-11-2022, P-g- I

# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




సదస్సులో మాట్లాడుతున్న పోర్టు చైర్మన్ రామ్మోహనరావు

**▸▸ పోర్టు చైర్మన్ రామ్మోహనరావు**

**విశాఖపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):** మానవాళికి స్వచ్ఛమైన పర్యావరణంతో కూడిన సమాజాన్ని అందించాలని, లేకపోతే విపత్తులు సంభవిస్తాయని పోర్టు ట్రస్టు చైర్మన్ రామ్మోహనరావు అన్నారు. మంగళవారం రాడిసన్‌బ్లూహోటల్‌లో "కాలుష్య వ్యర్థాల నిరంతర పర్యవేక్షణ- ఆధునిక సాంకేతికత అమలు" అంశంపై ఏపీ కాలుష్యనియంత్రణమండలి, ఢిల్లీకి చెందిన సీఈఈడబ్ల్యూ సంస్థ ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రపంచం అభివృద్ధి పథంలో పరుగులుపెడుతున్న క్రమంలో అనేక పరిశ్రమల నుంచి విడుదలవుతున్న ఉద్గారాలు, ధూళి కణాలు, వాయువుల నియంత్రణ సవాల్‌గా మారిందన్నారు. వనరులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంతో పోల్చితే కాలుష్యకారకాల తీవ్రత అంచనా కోసం వచ్చిన టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని, అందుకు ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. లండన్ ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ సస్టైయినబుల్ కార్బన్ అంతర్జాతీయ ప్రతినిధి లెస్లీస్లాస్ మాట్లాడుతూ కాలుష్యకారకాలను తగ్గించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఖరీదైనప్పటికీ అమెరికా, ఐరోపాలో అనేక దేశాలు సహజవాయువు వినియోగించి విద్యుదుత్పత్తి చేస్తున్నాయన్నారు. కాలుష్యనియంత్రణమండలి జేసీఈఈ ఎం.శివారెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యకారకాలు లెక్కించడానికి నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. వాయు, ధూళి కాలుష్యాలు అంచనా కోసం ఏర్పాటుచేసిన యంత్రాలు కచ్చితమైన లెక్కలు నిర్ధారిస్తాయని, కొన్నిచోట్ల వాటి నిర్వహణలో లోపాలు ఉన్నాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలుష్యనియంత్రణమండలి జోనల్ చీఫ్ ఇంజనీరు టి.రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో 60 నుంచి 70 పరిశ్రమల్లో నిరంతర ఉద్గార పర్యవేక్షణ యంత్రాలు పనిచేస్తున్నాయన్నారు. సీఈఈడబ్ల్యూ సంస్థ ప్రతినిధి సంజీవ్. కె.కంచన్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు రాజశేఖర్, నాగిరెడ్డి, కేవీరావు, ప్రసాదరావు, ముకుందరావు, శ్రీనివాసరావు, మూర్తి, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సులో భాగంగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉద్గారాల నిర్ధారణ యంత్రాలకు సంబంధించిన కొత్త సాంకేతికతను వివరించారు.

Sakshi, Dt- 23-11-2022, P-g- 2

# వైజాగ్ పోర్టుకు 6 కనెక్టివిటీ ప్రాజెక్టులు

**సాక్షి, విశాఖపట్నం:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గతిశక్తి పథకంలో భాగంగా పోర్టు కనెక్టివిటీ రహదారుల్లో వైజాగ్ పోర్టుకు 6 ప్రాజెక్టులను కేటాయించినట్టు పోర్టు చైర్మన్ కె.రామ్మోహన్‌రావు చెప్పారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో పోర్టు ప్రధాన కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించే మారిటైమ్–2022 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 35 మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్(ఎంఎంఎల్‌పీ)లో భాగంగా విశాఖపట్నం లాజిస్టిక్ హబ్‌గా భాసిల్లుతుందని అశాభావం వ్యక్తం చేశారు. 16 మంత్రిత్వ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన గతిశక్తి ద్వారా ప్రాజెక్టులు వేగవంతం అవుతాయన్నారు. వాల్తేరు రైల్వే డివిజనల్ మేనేజర్ అనూప్‌కుమార్ సత్పతి మాట్లాడుతూ..



**జ్యోతి ప్రజ్వలనం చేసి మారిటైమ్ సమ్మిట్ ప్రారంభిస్తున్న పోర్టు చైర్మన్ రామ్మోహన్‌రావు**

పోర్టులు, రైల్వేలు పరస్పర సహకారంతో గతిశక్తి ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించనున్నాయన్నారు. డబ్లింగ్, ట్రిప్లింగ్ పనులు పూర్తి చేసి.. విశాఖపట్నం రైల్వే జంక్షన్‌ను శరవేగంగా అభివృద్ధి చేసే చర్యలకు ఉపక్రమిస్తున్నట్టు వివరించారు.

Hans India, Dt. 23-11-2022, Pg-3

## MARITIME SUMMIT




Visakhapatnam Port Chairman K Rama Mohana Rao inaugurating 'PM Gati Sakthi Maritime Summit-2022' hosted by VPA in Visakhapatnam on Tuesday

Andhra Prabha, Dt. 23-11-2022, L-Ed-9

## గతిశక్తి మారిటైమ్ సమ్మిట్ 2022




విశాఖపట్నం, నవంబర్ 22(ప్రభన్యూస్): విశాఖ పోర్టు అభివృద్ధితో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గతిశక్తి పథకంపై విస్తృత ప్రచారం కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు విశాఖ పోర్టు చైర్మన్ కె. రామ్మోహన్‌రావు అన్నారు. విశాఖ పోర్టు ఆథారిటి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి గతిశక్తి మారిటైమ్ సమ్మిట్-2022 రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా తొలిరోజు మంగళవారం సదస్సును పోర్టు చైర్మన్ రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని వివిధ పరిశ్రమల నుంచి ప్రతినిధుల పాల్గొని, వారి సమస్యలు, ఇతర పాలన పరమైన అంశాలు తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వాల్తేరు డివిజనల్ మేనేజర్ అనుపుకుమ: గ్ సత్పత్తి, కస్టమ్స్ క మిషనర్, డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ ( ాబే, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, వైజాగ్ సీపోర్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాగం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.